తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ఆలసత్వం లేకుండా సమస్యలకు పరిష్కార మార్గం
- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన ఫిర్యాదుల పట్ల ఆలసత్యం వహించకుండా పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీల ఆడిట్‌ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.

భక్తుల భద్రత...దర్శన సమయంపై
మరింత కసరత్తు !
-కంపార్టుమెంట్లలో నిరీక్షణ,
వదిలే సమయంపై లోతుగా అధ్యయనం

తిరుమల, డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:
తిరుమలకు వస్తున్న భక్తులకు ఎంత వరకు త్వరితగతిన దర్శనం చేయించగలమనే అంశంతో బాటు భక్తుల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పర్యవేక్షణ ప్రయోగాత్మకంగా మొదలైంది. పలురకాల దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులతోబాటు సాధారణ సర్వదర్శనంలో నేరుగా తిరుమలకు వచ్చిన భక్తులకు కలుగుతున్న అసౌకర్యం, దర్శన సమయాలపై అధ్యయనం చేస్తున్నారు. సామాన్యభక్తులకు ఎన్నిగంటల్లోపే దర్శనం చేయించవచ్చనే విషయంపై పరిశీలన చేస్తున్నారు. గంటకు ఎంతమంది భక్తులకు దర్శనం చేయిస్తున్నామనే విషయాన్ని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, విజిలెన్స్ విఎస్ఓలు ఎన్వీవిరామ్‌కుమార్(వింగ్),సురేంద్ర,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలసి ఐసిసి సాంకేతికసిబ్బంది వివరించారు. లక్షమందికిపైగా భక్తులు చేరుకుంటే శిలాతోరణం, పాపవినాశనంమార్గం, కృష్ణతేజ విశ్రాంతి గృహం, సేవాసదన్ ప్రాంతాల్లో వెలుపల క్యూలైన్లలో ప్రవేశించే భక్తులకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లులోనికి చేరుకునేందుకు పట్టే సమయం, కంపార్టుమెంట్లలో 400మంది నుండి 440మంది వరకు భక్తులు నిరీక్షిస్తున్నా వారికి దర్శన సమయంపై కూడా నిశితంగా పరిశీలన జరుగుతోంది.

స్వర్ణరథంపై అలరించిన లంబోధరుడు

కాణిపాకం, నవంబర్ 8 ప్రభాతవార్త:
కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో సోమవారం రాత్రి సిద్ధి బుద్ధి సమేతుడైన విఘ్ననాధుడు సర్వాలంకృతుడై స్వర్ణరథంపై అధిరోహించి ఆలయ మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ప్రతి నెలా పౌర్ణమి అనంతరం సంకటహర చతుర్థి రోజున రాత్రి స్వామి వారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు సంకటహర చతుర్థి వ్రతంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి స్వర్ణ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి సర్వాంగ సుందర ంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాల నడుమ మిరమిట్లు గొలుపే రీతిలో అలంకరించిన స్వర్ణరథం పై వుంచి మరోమారు అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లను ఘనంగా ఊరేగించారు. ఈఓ కె.పెం చలకిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంటట్‌లు వాసు, కోదండపాణి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, చిట్టిబాబు, అర్చకులు,వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాణిపాకం దేవస్థానంలో వేదపాఠశాల ఏర్పాటు
-రూ.2.50 కోట్లుతో ఆలయ పుష్కరిణి పునర్నిర్మాణం
-భక్తులకు అందుబాటులోకి నూతన వంద గదులు -పాలక మండలితీర్మానం

కాణిపాకం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నిత్య పారాయ ణంలో భాగంగా వేద పాఠశాలను ఏర్పాటు చేయాలని పాలకమండలి ఏకగ్రీవంగా తీర్మానించింది.కాణిపాకం దేవస్థానం నూతన పాలకమండలి తొలి సమావేశం సోమవారం స్థానిక ఈవో కార్యాలయ సమావేశ మందిరంలో పాలకమండలి చైర్మన్ మణి నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవస్థానం విధివిధానాలు ఆలయంలో పూజా విధానాలు, మాస్టర్ ప్లాన్ అమలు తదితర అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించారు. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పాలకమండలి చైర్మన్ మణి నాయుడు, ఈవో పెంచల కిషోర్‌లతో కలిసి విలేకరులకు వివరిం చారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవిష్యత్తులో సుమారు 60, 70 ఏళ్ళ వరకు బహుళ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఆలయం ముందు భాగంలోని స్వామివారి పుష్కరిణిని సుమారు 70 అడుగుల వరకు ముందుకు జరిపి పునర్నిర్మించాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. అలాగే దేవస్థానంలో అతిథి గృహాలు, సామూహిక కళ్యాణ మండపాల నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలను ఆర్థిక సాయం అందించిన టిటిడి చైర్మన్, ఈవో లకు ధన్యవాదాలు తెలియజేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే ఆలయ ప్రాశస్త్యాన్ని, హిందూ ధర్మాన్ని ప్రచారం చేసేందుకు వీలుగా పాత ప్రచార రథం స్థానంలో నూతన ప్రచార రథం వాహనాన్ని సుమారు 13 లక్షల రూపాయలతో కొనుగోలు చేయాలని తీర్మానం చేసినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. దేవస్థానం పరిపాలన సౌలభ్యంలో భాగంగా సుమారు ఐదు లక్షల రూపాయలతో అవసరమైన నూతన కంప్యూటర్లను కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన వంద గదుల సత్రాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి తీర్మాంచినట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు వంద గదు లను 10 లక్షల రూపాయలు చెల్లించే దాతల పేరున మార్చాలని తీర్మానించినట్లు ఎమ్మెల్యే మురళి తెలిపారు. సమావేశంలో ఆలయ చైర్మన్ మణినాయడు, ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్ బాబు, ఈ ఈ వెంకటనారా రాయణ, ఏఈఓలు ధనంజయ, ప్రసాద్, రవీంద్రబాబు, ధనపాల్, హరి మాధవ రెడ్డిలతో పాటు బోర్డు సభ్యులు కత్తి సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ బివి.నరేష్,చంద్రకళ, కెఎస్.అనుసూయమ్మ, సంధ్యారాణి, సునీత, కొత్తపల్లె శివప్రసాద్, టివి.రాజ్యలక్ష్మీ, ఊట్ల నాగరాజు నాయుడు,శ్రీపతి సతీష్, పెరుమాళ్ సుబ్రమణ్యంరెడ్డి, చల్లా కృష్ణవేణి, పద్మలత, వసంత, వి,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి నిలయాలుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు
ఈ-స్టాంపుల కృత్రిక కొరత : ధరల దరువు


INDIA NON JUDICIAL
Government of Andhra Pradesh
e-Stamp

తొట్టంబేడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు అవినీతి నిలయాలుగా మారాయి.ఓ వైపు రిజిస్ట్రేషన్లకు పర్సంటేజ్ ఖరారు చేసి వసూలు చేసుకుంటుండగా ప్రస్తుతం కొత్త ట్రెండ్ ఈ స్టాంపుల కొరతను సృష్టించి కాసుల వర్షం కురిపించుకకుంటున్నారు, నాలుగు నెలల క్రితం సాక్షాత్తు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద కు చేరుకొని అధికారులను హెచ్చరించినా ఇక్కడ పని చేసిన వారిని బదిలి చేయించినా వచ్చిన అధికారి తీరు మారలేదు. తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అంటే జనం భయపడిపోతున్నారు. రేట్లు ఖరారు చేసి మరీ దండుకుంటున్నారు. అడిగే వారే లేకుండా పోయింది. ఎవరైనా ప్రశ్నిస్తే ఇక సవాలక్ష నిబంధనలతో ఇబ్బంది కల్గిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కొత్త ట్రెండ్ 'ఈ -స్టాంపుల కృత్రిక ' కొరత సృష్టించి కాసుల వర్షం కురిపించుకుంటున్నారు. ప్రస్తుతం కంప్యూటర్ కాలం నడుస్తుంది.జనన,మరణ, పాస్‌పుస్తకాల్లో పేర్లలో తప్పుల సవరణకు తప్పని సరిగా నోటరి కావాలి. వాటి కోసం సామాన్య ప్రజలు స్టాంపులు దొరికే చోటుకు వెళ్ళితిఏ రూ.20 స్టాంప్ పేపర్‌ను రూ.50కి రూ.50ల పేపర్‌ను రూ.100లకు రూ.100ల స్టాంప్ పేపర్‌ను రూ.200లకు రేట్లు ఖరారు చేసి విక్రయిస్తున్నారు.దాంతో సామాన్యులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇదేమి అని అడిగితే స్టాంప్ పేపర్లు కొరత అని విక్రయదారులు సమాధానం చెబుతున్నారు. స్టాంప్ పేపర్ల వెండర్లు కుమ్ముకై ఒకే ధరను ఖరారు చేసుకొని దోచుకుంటున్నారు. వారు సిండికేట్‌గా మారి కృత్రిక కొరతను సృష్టించి ప్రజల్ని జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్నారు. స్టాంప్ వెండర్ల కుమ్ముక్కు ఒకటైతే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లకు స్టాంప్‌ల కన్నా విలువలో 10శాతం చెల్లించుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. మరి ఈ దుస్థితి మారేదెప్పుడని సామాన్యుడు తల్లడిల్లుతున్నారు.

ద్విచక్ర వాహన దారులకు
నో హెల్మెట్... నో పెట్రోల్

తిరుపతి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు హెల్మెట్ ధరించకుంటే పెట్రోల్ పట్టే వీలు లేదని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బారాయుడు తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ నుండి అమలు చేయడం జరుగుతుంది. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో సుమారు 45 మరణాలు ద్విచక్ర వాహనదారుల మితిమీరిన వేగం మరియు హెల్మెట్ లేకుండా ప్రయాణం వల్ల జరుగుచున్నవని గణాంకాలు తెలియజేస్తున్నాయి. 40 మరణాలు హెల్మెట్ వాడకం వల్ల తగ్గే అవకాశం ఉన్నట్లు జాతీయ గణాంకాలు సూచిస్తున్నాయి. సరియైన రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోతే కుటుంబంలో ఒకరు మరణిస్తే కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు15 నుండి నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలను అమలు చేయాలని అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.

కుప్పం సమగ్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం
- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్
-5.16కోట్లతో నూతన సిసి రోడ్డుకుభూమిపూజ !!

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త
కుప్పం ప్రాంతాన్ని సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదేసిఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేరొ్కన్నారు.సోమవారం కుప్పంలోని గుడుపల్లె సర్కిల్ నుంచి పెద్దపర్తికుంట గ్రామం వరకు 5.16కోట్లతో నూతనంగా నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసారు. అనంతరం డా॥ కంచర్ల మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రోడ్లపై తట్టమట్టి సైతం వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, రెస్కోఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కౌన్సిలర్లు సురేష్, జిమ్‌దాము, సోమశేఖర్,నేతలు మంజు, హర్ష ధర్మతేజ, ప్రశాంత్, రెస్కో డైరెక్టర్లు ఆర్యుగం, శివ, అమీర్, దేవా, కార్పోరేషన్ డైరెక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కోసం రైతుల అగచాట్లు

సదుం డిసెంబర్ 8 ప్రభాతవార్త
మండల పరిధిలోని పలు రైతులు ఎరువుల కోసం అగసాట్లు పడుతున్నారు. రెండు రోజుల క్రితం నడిగడ్డలోని రైతు భరోసా కేంద్రానికి యూరియా మూటలు వచ్చాయి. అవి తీసుకునేందుకు రైతులు సోమవారం తరలివచ్చారు. నడిగడ్డ, సదం, చెరుకువారిపల్లి, జోగివారిపల్లె పంచాయతీల నుంచి రైతులు వచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్ లో నిలబడ్డారు. ఒకేసారి నాలుగు పంచాయతీల నుంచి రావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఏ పంచాయతీకి సంబంధించిన రైతు భరోసా కేంద్రంలో ఆ పంచాయతీలో రైతులకు ఎరువులు అందజేస్తే బాగుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

చిరుత దాడిలో పాడి ఆవు మృతి

తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:
మండలంలో గత నెలన్నర రోజులుగా జరుగుతున్న చిరుతపులి దాడుల్లో పలు గ్రామాలకు చెందిన రైతుల పాడిఆవులు బలవుతున్నాయి. తాజాగా చెర్లోపల్లె సమీపంలోని శివకోన అడవిలో చిరుతపులి పాడి ఆవును చంపి తిన్న సంఘటన సోమవారం వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే...చెర్లోపల్లెకు చెందిన పరదేశి అనే రైతు తన పాడి ఆవును ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలోని శివకోన అడవిలో మేత కోసం వదిలిపెట్టాడు. ఈఆవు రాత్రికి ఇంటికి రాకపోవడంతో రైతు పరదేశి శివకోనం అడవిలో వెతకడంతో శివకోనలోని దేవాలయంకు సుమారు కిలో మీటరు దూరంలో చిరుతపులి దాడి చేసి ఆవును చంపి తిన్నట్లు గుర్తించి ఈవిషయాన్ని అటవీశాఖ అధికారులకు సమాచార మివ్వడంతో స్థానిక అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి ఆవు కళేబరానికి పశు వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘటనా స్థలంలో చిరుతపులి పాదముద్రలను అటవీశాఖాధికారులు సేకరించారు.ఇదిలా వుండగా గత నవంబర్ 24 నుండి తవణంపల్లె, ఐరాల మండలాల్లో చిరుతపులి దాడులు చేస్తూ మేకలు, పాడి ఆవులు, దూడలను చంపేస్తోంది. ఇప్పటి వరకు తవణంపల్లె ఐరాల మండలాల్లో మూడు మేకలు, నాలుగు పాడి ఆవులు చిరుత దాడికి బలయ్యాయి. అలాగే చిరుత కూనలు గత వారం రోజుల క్రితం మండలంలోని సరిహద్దు ప్రాంతమైన ఐరాల మండలం పుత్రమద్దిలో మామిడితోటలో మహిళపై దాడి చేసిన విషయం విధితమే.

జిల్లాలో ప్రశాంత వాతావరణమే ధ్యేయం
-అసాంఘిక కార్యకలాపాలపై ఎస్పీ లంకెల కొరడా -శివారు కాలనీలపై ప్రత్యేక నిఘా

ప్రభాతవార్త-తిరుపతి:
ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా క్రిందిస్థాయి అధికారులు, సిబ్బందిని పనిచేయిస్తూ జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రశాంతవాతావరణం కొనసాగించడమే ధ్యేయంగా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పనితీరుసాగిస్తున్నారు. తిరుపతి జిల్లాను నేరరహిత జిల్లాగా తీర్చిదిద్దడమేగాక గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మాట వినిపించకుండా కొరడా ఝుళిపిస్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ,నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లాపరిధిలోని ప్రదాన రహదారులపై వాహన తనిఖీలు చేపట్టడం, ఎలాంటి వస్తువులు రవాణా చేస్తున్నారని నిశితంగా పరిశీలించడం, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారా అనే పరిశీలించడం చేయిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ముఖ్యంగా యాత్రాస్థలం తిరుపతి,శ్రీకాళహస్తి ప్రాంతాలపై నిరంతరం పర్యవేక్షణ చేసేలా పోలీసు సిబ్బందితో ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ బృందాలు నగరంలోని, పట్టణాల్లోని శివారు ప్రాంతాలు, పరిసర కాలనీల్లో తనిఖీలు చేయడం, అసాంఘిక శక్తులు ఉన్నారా,ఇళ్లలో ఉంటున్న వారెవరు,ఎక్కడ నుండి వచ్చారు,ఎంతకాలంగా ఉంటున్నారు....స్థానికంగా ఏమి చేస్తున్నారనే వివరాలతో సమాచారం రాబడుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా కొంత చైతన్యం ఏర్పడి కాలనీల్లో గొడవలు జరిగినా, గంజాయి,డ్రగ్స్,బహిరంగ మద్యంసేవనం వంటి విషయాలు నేరుగా పోలీసులకు తెలియజేసేలా 112ను వినియోగించుకుంటున్నారు. ఈ నంబర్‌కు సమాచారం అందిన వెంటనే ఆయా ప్రాంతాల్లోని గస్తీ పోలీసులు క్షణాల్లో సంఘటనాస్థలాలకు చేరుకునేలా మార్పు తీసుకువచ్చారు. పగటిపూటగాక రాత్రిపూట కూడా గస్తీని పటిష్టంచేసి ,అనుమానాస్పద వ్యక్తుల కదలికలు,సంచారంపై మరింత నిఘా ఉంచారు. అన్ని ప్రాంతాల్లో సిసికెమెరాల వ్యవస్థను బలోపేతం చేసి ఎక్కడ చిన్న అలజడి చోటుచేసుకున్నా సమాచారం వచ్చేలా పోలీసుశాఖలో మార్పు తీసుకువచ్చారు. ఇటీవల వరుసగా పుణ్యక్షేత్రం,యాత్రాస్థలం తిరుపతిలో పలు హోటళ్ళకు, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలకు బాంబు బెదిరింపు ఈ మెయిల్స్‌తో భద్రతను మరింతగా పటిష్టం చేశారు. నిరంతరం ప్రముఖుల రాకపోకలతో బిజీగా ఉంటున్నా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణపై అన్ని కోణాల్లో ప్రత్యేక దృష్టి సారించేలా క్రిందిస్థాయి పోలీసు అధికారులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, బాధిత ప్రజలకు ఊరటకలిగించకపోయినా సిబ్బందిపై చర్యలకు కూడా వెనుకాడటంలేదు. ఇందుకు నిదర్శనంగా రెండురోజుల క్రిందట తిరుపతి జిల్లాకు వచ్చిన కొత్త ప్రొబేషనరీ ఎస్ఐలకు కూడా విధి నిర్వహణలో మెళకువలు, పాటించాల్సిన విధానాలు వెల్లడించారు. కొందరు ఎస్ఐల పనితీరుపై ఫిర్యాదులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తుండటంతో అలాంటి వారిపై తన వేగులతో ప్రత్యేక నిఘా పెట్టించారు. ఆదివారం తిరుపతి నగరంలోని తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో ఈస్టు పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివారుకాలనీ దాసరిమఠం ప్రాంతం అనుబంధ కాలనీల్లో పోలీసులు కార్డన్‌సెర్చ్(చుట్టుముట్టి తనిఖీలు)చేపట్టారు. ఈస్టు సిఐ శ్రీనివాసులు నేతృత్వంలో కొత్తగా బాధ్యతలుచేపట్టిన ఎస్ఐలు,ఎస్ఐలతో ఏఆర్ పోలీసులు, పోలీసు సిబ్బందితో ఇంటింటిని జల్లెడ పట్టారు. సరైన ఆధారాల రికార్డులు లేని 11 ద్విచక్రవాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై ఎలా నిఘా ఉంచాలని సిఐ తెలియజేశారు. డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ ఉద్యోగాలు, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. తరచూ ఇలాంటి తనిఖీలు జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్‌డివిజన్‌ల పరిధిలో చేస్తూ ప్రజలను అప్రమత్తం చేయడంలో ఎస్పీ లంకెల సుబ్బరాయుడు కీలకంగా పనితీరు సాగిస్తున్నారు. ప్రజలు కూడా పోలీసులతో స్నేహపూర్వకంగా మెలగడం అలవరుచుకుంటున్నారు.

గంజాయి ఘటనాలపై ఘటనపై
విచారణ జరిపించాలి
- ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి, డిసెంబర్ 8, ప్రభాతవార్త
జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో చోటుచేసుకున్న లైంగిక వేధింపులు, బ్లాక్ మెయిల్, డ్రగ్స్ ఘటనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చారు. బీఈడీ మొదటి సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థినిని అదే వర్సిటీలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికంగా వేధించడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని బెదిరించడం అత్యంత హేయమని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాల్సిన గురువులే ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడటం తిరుపతి ప్రతిష్టకు దెబ్బతీస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, వర్సిటీ హాస్టల్ తనిఖీల్లో 20 గంజాయి ప్యాకెట్లు బయటపడటం క్యాంపస్ భద్రతా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఎంపీ గురుమూర్తి అన్నారు. సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులు మాదకద్రవ్యాలకి లోనవడం అత్యంత ఆందోళనకరమని, దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆయన పేర్కొన్నారు. బాలికలు మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరమని సూచించారు. ఈ ఘటనలపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్యాంపస్ భద్రతను బలోపేతం చేసి డ్రగ్‌ఫ్రీ వాతావరణాన్ని ఏర్పరచాలని ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.

దోమలతో సతమతమౌతున్న పల్లె ప్రజలు

- ఎంపీడీఓ ఆదేశాలు సైతం అమలు కానీ దుస్థితి

పాకాల, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పాకాల మండలంలోని ఉప్పరపల్లె, చెన్నుగారి పల్లె, పంచాయతీ పరిధిలోని ప్రజలు గత ఆరు మసాలుగా దోమలు విపరీతంగా ప్రబలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమల బెడద తీవ్రంగా ఉందని పాకాల ఎంపీడీఓని గ్రామ ప్రజలు కలిసి విన్నవించగా వెంటనే ఫాగింగ్ లేదా దోమల మందు పిచికారి చేయాలని ఆదేశాలు జారీ చేసి నెల రోజులు గడచినా, సదరు పంచాయితీలోని సంబంధిత శాఖ అధికారులు ఎంపీడీఓ మాటలను కూడా భేఖాతారు చేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇక ప్రైవేటు పాఠశాల యజమాన్యాలకు తల్లిదండ్రులు దోమల నివారణ పై స్పందించ మని చాలా సార్లు చెప్పిన తగు చర్యలు తీసుకోవడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలల టీచర్లు ఐతే సరే సరి విద్యార్థులే చందాలు వేసుకుని ప్రతి రోజు ఆలౌట్లు, జట్టు కాయల్సు, దోమల వత్తులు మీరే తీసుకుని వచ్చి వెలిగించుకోవాలి అని ఆదేశాలు జారీ చేయడం బాధాకరం. అసలే వర్షాకాలం వాగులు, వంకలు, కాలువలు ఇలా ఎక్కడా నీరు నిలువ ఉండటం ఇటు ప్రజలు మరియు విద్యార్థులు దోమల వల్ల విష జ్వరాలైన, టైఫాయిడ్, డెంగు, మలేరియా, బారిన పడే అవకాశం ఉన్నందున వెంటనే సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో వెంటనే స్పందించి పాకాల మండలంలో దోమల నివారణకై యుద్ధ ప్రతి పదికన చర్యలు చేపట్టే లా ఆదేశాలు జారీ చేయమని స్థానికులు, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి వెంకటాద్రి నాయుడు తిరుపతి జిల్లా కలెక్టర్ వారిని కోరుతున్నారు.

ఆలయ కుంబాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే

చిత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణ పరిధి పూనేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ముత్యాలమ్మ దేవ స్థానం మహా కుంభాభిషేక వేడుకల్లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీసభ్యులు, స్థానిక నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూర్ణాహుతి, పూజాది కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, నాయకులు ఎల్బీఐ లోకేష్. నళిని తిరుకుమరన్, నవీన్‌కుమార్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డికె బద్రీనారాయణ పార్థివదేహానికి నివాళులు

చిత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త డికె బద్రీనారాయణ మృతదేహానికి ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ సోమవారం తెలుగుదేశం నాయకులతో కలసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను కలసి పరామర్శించి సంతాపం తెలిపారు.

భాజపా జిల్లా అనుబంధ మోర్చా అధ్యక్షుల నియామకం

చిత్తూరురూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ అధిష్టానం సూచనల మేరకు జిల్లా భాజపా అనుబంధ మోర్చా అధ్యక్షులను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఎస్ జగదీశ్వరనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులుగా బి కైలాసం, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా పి సుజిల్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా జి కవితారాజు, మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా సయ్యద్ ముబారక్, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా కె శేఖర్‌లు నియామకం కాగా మోర్చాల బలోపేతానికి జిల్లా మోర్చా అధ్యక్షులు కృషి చేయాలని ఆయన కోరారు.

ఎస్ఎంసి ఛైర్మన్ భాగ్యలక్ష్మి మృతి.. నేతల నివాళి

రామకుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక కెజిబివి గురుకుల పాఠశాల ఎస్ఎ ంసి ఛైర్మన్, ఉన్సిగానిపల్లికి చెందిన భాగ్యలక్ష్మి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు గ్రామానికి చేరుకుని భాగ్యలక్ష్మి మృత దేహంకు ఘన నివాళులు అర్పించారు. పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. నేతలు గోపీనాథ్,పట్ర నారాయణ, రామూర్తి, శ్రీనివాసులురెడ్డి, జయశ ంకర్, మనేష్, బీరప్ప, కేశవులు, గోపి, మంజునాథాచారి,శీనప్ప పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

రామకుప్పం,డిసెంబర్ 8 ప్రభాతవార్త

స్థానిక మిట్టపల్లి గ్రామంకు చెందిన శాంతమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ50, 940ల చెక్కునుసోమవారం పార్టీ కార్యాలయంలో నేతలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆంజనేయరెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు నరసింహులు, కడ సభ్యుడు రఘు, బాలు, నాగరాజుపాల్గొన్నారు.

పూర్తిస్థాయి పెన్షన్ అందజేయండి సార్లూ..

బైరెడ్డిపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న వెంకటేష్60 ఇతనికి పోలియో వల్ల రెండు కాళ్లు పనిచేయవు,రెండు కళ్ళు లేవు డాక్టర్ సర్టిఫికెట్ లో మాత్రం ఇతనికి కళ్ళు లేవని ధ్రువీకరించడం జరిగింది.ఈ సమస్యను గ్రహించిన రాష్ట్రస్థాయి వికలాంగ జేఏసీ నాయకులు చంద్రశేఖర్,మురళిలు ఆయన వద్దకు వచ్చి,ఆయన పరిస్థితిని గమనించి ఈ సమస్యను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు తెలియజేయడం జరుగుతుందని, ఈయనకు రావలసిన 15 వేల రూపాయల పెన్షన్ ను అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం మండల అభివృద్ధి కార్యాలయనికి వెళ్లి ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి అర్జీని సమర్పించారు.

ముదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మణికం

పుంగనూరు రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు మణికంఠ సోమవారం రాష్ట్ర ముదలియార్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మణికంఠ బాధ్యతలు స్వీకరించారు. పుంగనూరుకు చెందిన నాయకుడు జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్టియు చిత్తూరు జిల్లా కార్యవర్గంలో సముచిత స్థానం.

పాలసముద్రం , డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని ఎస్ టి యూ యూనియన్ కు సంబంధించిన కొంతమంది ఉపాధ్యాయులు యూనియన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో వారికి జిల్లా కార్యవర్గంలో సముచిత స్వస్థానం కల్పించారు. వివరాల్లోకి వెళ్ళగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్ పీతాంబర రాజు (విశ్రాంత ఉపాధ్యాయులు), రాష్ట్ర కౌన్సిలర్ గా ఆర్ చంద్రశేఖర్ , జిల్లా ఉపాధ్యక్షులుగా ఇ కోదండయ్య ,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శిగా ఆర్ చంద్రశేఖర్ ,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎస్ ఉమాపతి లకు స్థానం కల్పించడంతో వారు జిల్లా మరియు మండల శాఖలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం

వరదయ్యపాలెం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

వరదయ్యపాలెం మండలం విట్టయ్యపాలెం గ్రామనికి చెందిన మునికుమారి వినోద్ దంపతులు డిసెంబర్3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సోమవారం సూళ్లూరుపేట మండల కేంద్రం భవిత ప్రత్యేక వనరుల కేంద్రంలో శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వికలాంగ పిల్లలకు గత మూడు సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు మనుషుల్లో ఇంకా మానవత్వం ఉందని ఈ దంపతులు నిరూపించారు. ఈ సందర్భంగా మునికుమారి వినోద్ దంపతులు మాట్లాడుతూ సూళ్లూరుపేట మండలంలోని పిల్లలకు శ్రీ చిల్డ్రన్స్ చారిట్రబుల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని పిల్లల అభ్యున్నతికి మరెన్నో కార్యక్రమలు చెపాడతామని. అవిటితనం అంటే శరీరానికే కానీ మనసుకి కాదుని అంగవైకల్యంతో ఉన్నవారిని హేళన చెయ్యడం మంచిపద్ధతి కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ భార్గవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు, ఆట పరికరాలు వితరణ

గుడిపాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త: నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులైన ముత్తువాళ్ళూరుకు చెందిన కుప్పుస్వామినాయుడు కుమారులు బాబునాయుడు, నీరజాక్షులునాయుడులు 75 వేల రూపాయల విలువైన వంద కుర్చీలు, సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఆట పరికరాలు సోమవారం వితరణ చేశారు. హెడ్మాస్టర్ దుర్వాసులు దాతలను సోమవారం పాఠశాల ఆవరణలో సత్కరించారు.

సమస్యలు తెలుసుకోవడం కోసమే పల్లెనిద్ర : ఎమ్మెల్యే థామస్

శ్రీరంగరాజపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మమేకమై సమస్యలను తెలుసుకోవడం కోసమే పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ పేర్కొన్నారు. శ్రీరంగరాజపురం మండలం పాతపాళెంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ పల్లెనిద్ర కార్యక్రమంకు హాజరయ్యారు. సాయంత్రం గ్రామంకు చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తుల నుండి ఘన స్వాగతం లభించింది. అనంతరం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్‌నాయుడు, జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడు, సింగిల్‌విండో అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, యాదవ సంఘ అధ్యక్షులు శ్రీధర్‌యాదవ్, నియోజకవర్గ వర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

గుడిపాల, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మత్తు పదార్థాలకు బానిస కావద్దని సిఎన్ఆర్ కళాశాల కరెస్పాండెంట్ లోకేష్ పేర్కొన్నారు. స్థానిక సిఎన్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 6వ రోజులో భాగంగా సోమవారం కళాశాల కరెస్పాండెంట్ లోకేష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. మత్తు పదర్థాల వినియోగం వల్ల ఆరోగ్యం క్షీణించి ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి అర్జున్, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కాళభైరవుడిని దర్శించుకున్న కాణిపాకం ఆలయ ఛైర్మన్

తవణంపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త:

మండల కేంద్రం తవణంపల్లెలో ఎత్తైన కొండపై వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామిని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం ఛైర్మన్ వి.మణినాయుడు సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర ్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గాంధీ, నాయకులు ఎంఆర్ మునిరత్నం, శరవణకుమార్, వేలుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరస్వామికి విశేష పూజలు

చౌడేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

చౌడేపల్లి పరిధిలోని చిన్నకొండామర్రి అగ్రహారం వద్దగల శ్రీవిశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆల యంలో విశేష పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి సందర్భగా ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చ కులచే అభిషేక ప్రియునికి పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణదాత మనోహర్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

గౌతమి బలవన్మరణానికి కారకులైన వారిని శిక్షించాలి : వాల్మీకి సంఘం

చౌడేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని దిగువపల్లి పంచాయతీ నగరిమిట్టపల్లికి చెందిన వాల్మీకి కులస్తుడు గంగరాజు కుమార్తె గౌతమి బలవన్మరణానికి కారకులైన వారిని శిక్షించాలని నియోజవకర్గ వాల్మీక సంఘ నాయకులు గంగరాజు, విశ్రాంత డిఎస్పీ సుకుమార్‌బాబులు డిమాండ్ చేసారు. ఈమేరకు స్థానిక పోలీస్టేషన్‌లో వినతిపత్రమందించి, ఎదుట నిరసన వ్యక్తం చేసారు. పేదకుటుంబానికి చెందిన గౌతమి సోమల మండలానికి చెందిన కార్తీక్ అనే యువకుడు వారిద్దరూ కళాశాలలో చదివే సమయం నుంచి దాదాపుగా 4యేళ్ళపాటు ప్రేమించుకొనేవారన్నారు. పెళ్ళిదాకా వచ్చేసరికి కులం అడ్డువచ్చిందనీ, తమ కుటుంబంలో అంగీకరించలేదని కార్తీక్ అన్నాడనీ, దీంతో ఇంటికి వచ్చిన గౌతమి జరిగిన ఉదంతాన్ని తన చినాన్న రమేష్‌కు తెలిపి కార్తీక్‌తోపాటు కుటుంబ పెద్దలతో మాట్లాడినా ప్రయోజనం కనిపించక పోవడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకొంటున్న గౌతమి మనస్థాపం చెందింది. తన పూరిగుడిసెలోనే 2025నవంబర్ 23న ఉరేసుకొని మృతి చెందిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దీనంతటికీ కారకులైన వారందరినీ చట్టపరంగా శిక్షించాలని సంఘ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

దశాబ్దం తర్వాత నెరవేరిన పాఠశాల కల

చారాల(చౌడేపల్లి), డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరిగన కబడ్డీ పోటీల్లో జిల్లా నుంచి ఎంపిక యిన చారాల ఉన్నతపాఠశాల విద్యార్థులు విజయంలో కీలక పాత్ర పోషించి, జట్టును మొదటి స్థానంలో నిలిపినందుకు ఘన సన్మానం లభించింది. 69వ పాఠశాల క్రీడల్లో భాగంగా చారాల ఉన్నతపాఠశాల నుంచి అండర్-17, అండర్-14 కబడ్డీ పోటీల్లో బాలికల్లో అర్చన, బాలురుల్లో అనిల్‌కుమార్‌లు జిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. కర్నూలులో జరిగిన పోటీల్లో ప్రతిభను కనబరచి మొదటి స్థానంలో నిలచేలా కృషి చేసారు. దీంతో విద్యార్థులిద్దరినీ ఘనంగా సన్మానించారు. చారాల ఉన్నత పాఠశాల క్రీడల్లో దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న గెలుపును కైవశం చేసుకొని ఆనందోత్సాహాలు జరుపుకొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు రేణుక, పిఇటి రాజేంద్ర బాబు, ఉపాధ్యాయులు సహదేవయ్య, సుబ్రమణ్యం, మార్కొండయ్య, ప్రతిమ, వీణ, శ్రీదేవి, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

హుండీ ద్వారా రూ. 78.79లక్షల ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), డిసెంబర్ 8 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ. 78,79,574లు ఆదాయంగా సమకూరిందని ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. సోమవారం కొండపై 65రోజులకు గాను నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదుతోపాటు 31గ్రాముల బంగారం, 770గ్రాముల వెండి, పలు దేశాలకు చెందిన కరెన్సీని భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అదే విధంగా రణభేరీ దేవస్థానం హుండీ ద్వారా రూ. 51,249లు ఆదాయం వచ్చిందన్నారు. జిల్లా ఎసి చిట్టెమ్మ, ఆలయ అధికార, సిబ్బంది, సేవక్‌లు పాల్గొన్నారు.

బద్రీనాథ్ మృతి పట్ల సంతాపం

పుంగనూరు రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త

చిత్తూరు టిడిపి సీనియర్ నాయకుడు డీకే బద్రీనాథ్ మరణం పట్ల స్థానిక తెలుగుదేశం నాయకుడు అల్తాఫ్ భాష తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం బద్రీనాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి అశ్రునివాళులు అర్పించిన అల్తాఫ్ భాష మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి బద్రీనాథ్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పార్టీ మంచి నాయకుడిని కోల్పోవడం తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

హిందూ సమ్మేళనానికి సిద్ధం

పుంగనూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంస్థ ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా పుంగనూరులో హిందూ సమ్మేళనం నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని సంఘ ప్రతినిధి త్రిమూర్తిరెడ్డి తెలిపారు. స్థానిక సంఘ ప్రతినిధులు, మేదావులతో సమావేశం నిర్వహించి సమ్మేళనం ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మేళనం నిర్వహించబోయే ప్రదేశం ఎంపిక, అవసరమైన సౌకర్యాలు, జనసేకరణ, నిర్వహణ పథకం వంటి అంశాలపై వివరంగా చర్చించామని చెప్పారు. త్వరలోనే తేదీ ఖరారు చేసి భవ్యంగా కార్యక్రమాన్ని నిర్వహించేలా అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సంఘ పెద్దలు భక్తవత్సలరాజు, బాలసుబ్రమణ్యం, నానబాలమణి, రాజారెడ్డి, నరసింహులు, విజయకుమార్, కుమార్, వినాయక తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

30 ఎకరాల్లో సోలార్ ప్లాంట్‌కు భూమిపూజ

గుడుపల్లె, డిసెంబర్ 8 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో గుడుపల్లె మండలంలో పిఎం కుసుమ్ పథకంలో భాగంగా ముప్పై ఎకరాల్లో మేఘా ఇంజనీరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్మించే సోలార్ పవర్ ప్లాంట్‌కు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్లాంట్ ద్వారా ఐదు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. భూమితో ఎంతో అనుబంధం ఉన్న రైతులు సిఎం చంద్రబాబు నాయుడు చెప్పిన ఒక్కమాటతో పవర్ ప్లాంట్ నిర్మాణంకు భూములు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. అనంతరం భూములిచ్చిన రైతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మండల అధ్యక్షుడు సుబ్బు, కార్పోరేషన్ డైరెక్టర్లు బాబు, హేమాంబరగౌడు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కోడైరెక్టర్లు అమీర్, శివ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంఘంచే సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు మురళి అధ్వర్యంలో దివ్యాంగులు సిఎం చంద్ర బాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఇటీవల దివ్యాంగుల జీవితాల్లో మరింత వెలుగులు నింపేలా పలు కార్యక్రమాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏడు కార్యక్రమాలు ప్రకటించడం పట్ల సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట ఇన్‌చార్జ్ అప్పు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయింపు

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని జంపనూరు గ్రామంలో స్మశాన వాటిక సమస్యను గ్రామస్తులు సిఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ ఆదేశాలతో తహశీల్దార్ చిట్టిబాబు గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే చేయించి యాభై సెంట్ల స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయించారు. ఈపట్టాను సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ గ్రామస్తులకు అందజేశారు. దీంతో గ్రామస్తులు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు శివకుమార్, గోవిందరాజులు, రామచంద్ర, గోపాల్‌గౌడు, రవి, అక్మల్, రిజ్వాన్, షరీఫ్, షాహిద్,శ్రీనివాసులు, పళని, కుపేంద్ర, అధికారులు శివప్ప, రమ్యలక్ష్మి, భువనేశ్వరి పాల్గొన్నారు.

శ్రీ తిరుపతి గంగమ్మకు బిసిఎన్ గ్రూప్స్‌చే కిలో వెండి

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ తల్లికి 27కిలోల వెండితో తొమ్మిది తలల నాగపడిగలు చేయా లని నిర్ణయించిన విషయం విదితమే. ఈకార్యక్రమంకు కుప్పం బిసిఎన్ గ్రూప్స్ అధినేత డా॥ బిసి నాగ రాజ్, కుటుంబీకులు శ్రీమతి శాంత నాగరాజ్, డా॥ సునీల్ రాజ్, సాగర్ రాజ్‌లు తమ వద్ద ఉన్న ఒక కిలో పాతవెండిని మరియు రూ1116లు తమవంతు విరాళంగా ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ బిసిఎన్ కుటుంబీలను ఘనంగా సత్కరించారు.

కార్పొరేషన్ డైరెక్టర్‌గా చెక్కునత్తం మణి బాధ్యతలు

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర మొదలియార్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా చెక్కునత్తం మణి సోమవారం విజయవాడలో బాధ్యతలు చేపట్టారు. విజయవాడ బిసి సంక్షేమ కార్యాలయంలో ఈకార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం , పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పోరేషన్ డైరెక్టర్ వినోద్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, యువనేత సికె విజయ్‌తదితరులు పాల్గొన్నారు.

కుప్పం రెస్కోలో వినియోగదారులకు మొబైల్ యాప్

కుప్పం, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో)లో విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం నూతనంగా రూపొందించిన కన్యూమర్స్ మొబైల్ యాప్‌ను ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ ప్రారంభించి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగంగా సేవలు అందించుటకు ఈయాప్ రూపొందించారన్నారు. యాప్ ద్వారా విద్యుత్ బిల్లు తనిఖీ, బకాయిల చెల్లింపు, ఖాతా కాపీ, ఫిర్యాదుల నమోదు, సిబ్బంది సంప్రదింపుల వివరాలు ఉంటాయన్నారు. గూగుల్ ప్లే స్టోర్‌లో ఈయాప్ లభ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శా ంతారాం, కడ సభ్యురాలు సుగుణమ్మ,కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్,రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, రెస్కోడైరెక్టర్లు ఆర్కుగం, అనసూయ,అమీర్, తులసినాథ్, శరణ్‌కుమార్,జెఎంసి మురళి, హరోగరన్ తదితరులు పాల్గొన్నార

తిరుపతి డివిజన్

డయల్ యువర్ ఎపిఎస్పీడిసిఎల్ సిఎండికి 70 వినతులు

-విద్యుత్ సమస్యలపై జాప్యం సహించబోమన్న సిఎండి

తిరుపతిరూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: వినియోగదారుల విద్యుత్ ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదని ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి శశిశంకర్ లోతేటి స్పష్టం చేసారు. సోమవారం కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ ఎపిఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమంలో ఆయన నేరుగా ఫోన్ఇన్ కాల్స్ స్వీకరించారు. సంస్థ పరిధిలోని 9జిల్లాల నుంచి కాల్స్ వచ్చాయని, వీటిలో వ్యవసాయ కనెక్షన్స్ మంజూరులో జాప్యం, లో-ఓల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం పెంపు, విద్యుత్ స్తంబాల మార్పు, లైన్ షిఫ్టింగ్, సరఫరాలో అంతరాయాలు వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. కర్నూల్-18, కడప-13, అనంతపురం-15, తిరుపతి-11, నంద్యాల -6, నెల్లూరు-3, శ్రీసత్యసాయి-3, చిత్తూరు-1 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. అధికారులపై జాప్యం, ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సిఎండి తీవ్రంగా స్పందించారు. వినియోగదారుల సమస్యల పరిష్కారంలో ఆలస్యం అంగీకారమేమీ కాదని, నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కేవలం డయల్ యువర్ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారుల విద్యుత్ సమస్యలను తెలియజేయడానికి టోల్ ఫ్రీ నెంబర్లు 1912, 1800 425 155333, అలాగే వాట్సప్ నెంబర్ 9133331912 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆయూబ్ ఖాన్, గురవయ్య, రామమోహన్‌రావు, చీఫ్‌జనరల్ మేనేజర్స్ జానకిరామ్, రమణాదేవి, శోభా లాలెంటీనా, ఆదిశేషయ్య, మురళీకుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల శాఖ ఎన్నిక ఏకగ్రీవం

పుత్తూరు రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: ఎస్టీయూఏపీ పుత్తూరు మండల శాఖ కౌన్సిల్ సమావేశం పుత్తూరు మెయిన్ స్కూలులో సోమవారం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా ఎస్టీయూ సీనియర్ నాయకులు ఏ.జయచంద్రన్, ఏ.వెంకటేశయ్యలు వ్యవహరించారు. ఈ సమావే శానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరయ్యారు. అందరి సమక్షంలో ఎన్నికలు జరిగాయి. మండల గౌరవ అధ్యక్షులుగా ఎన్.మునిరాములు, అధ్యక్షులుగా ఏ.వెంకటేశులు, జనరల్ సెక్రటరీగా వెంకట్ కందల, ఆర్థిక కార్యదర్శిగా ఎన్.యుగంధర్, మహిళల కన్వీనర్‌గా టి.కె.దేవి, సీపీఎస్ కన్వీనర్ కె.శ్రీహరిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పుత్తూరు మండల శాఖకు పుత్తూరు డివిజన్, తిరుపతి జిల్లా ఉపాధ్యాయులు, సంఘ నాయకులు అభినందనలు తెలియజేశారు.

హెల్మెట్ ధరించకుంటే పెట్రోల్ లేదు

శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ ప్రకాష్‌బాబు సారధ్యంలో సోమవారం 'నో హెల్మెట్ నో పెట్రోల్'అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని పాతవరదయ్య పాళెం రోడ్డులోని పివిఆర్ పెట్రోల్ బంకు, కొత్తపేటలోని వెంకటముని పెట్రోల్ బంకు పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వద్ద ఉన్నా బొజ్జల పెట్రోల్ బంకుల వద్ద సిఐ ఫెక్సీలను ఏర్పాటు చేసి అక్కడ పని చేసే కార్మికులకు చైతన్యం చేసారు. ఎవరైనా సరే హెల్మెట్ ధరించి వస్తేనే పెట్రోల్ పట్టాలని సూచించారు.

బాలుర ఉన్నత పాఠశాలలో టీచ్‌టూల్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా భోదనను అందించటమే లక్ష్యమని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారి బాలయ్య వివరిం చారు. శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు. ఉపాధ్యా యులకు అందించే శిక్షణా కార్యక్రమాలను సోమవారం బాలయ్య ప్రారంభించారు. కోర్సు డైరెక్టర్‌గా బాలయ్య శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తూ విద్యార్థి కేంద్రీత బోధనా పద్ధతులు,పిల్లలో సృజనాత్మకత పెంపు వంటి అంశాలు ఉపయోగకరమని వివరించారు.ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య,గోపి రిసోర్స్ పర్సన్లు సూపర్ పవన్, ఉపాధ్యాయులు ఆర్ఎం.టిలు పాల్గొన్నారు.

నేడు సారె బహూకరణ

శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న ఏడు గంగమ్మల జాతర సందర్భంగా మంగళవారం దేవస్థానం తరఫున సారె అందించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడుగంగమ్మలకు భక్తిశ్రద్ధలతో అందించే మహత్తర కార్యక్రమం సారె సమర్పణ అని ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి వివరిం చారు. సారెను అందించుటకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్,ధర్మకర్తల మండలి సభ్యులు హాజరౌతారని వివరించారు. ఏడు గంగమ్మలకు సారెను ముత్యాలమ్మ గుడివీధిలోని ఏడుగంగమ్మలు నిలుచు స్థలంలో అందించబడుతుందన్నారు. ఈ సారెను ఆలయం నుంచి తేరువీధి,నెహ్రూవీధి, ముత్యాలమ్మగుడివీధుల మీదుగా సాగుతుందని వివరించారు.

13మార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారం

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్) డిసెంబర్ 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ప్రమాణ స్వీకారం ఈ నెల 13న నిర్వహించ బడుతుందని ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ నుంచి కుటుంబసభ్యులకు ఆహ్వానాలు పంపుతున్నారు. ఈ సమావేశంలో పేరుం నాగరాజనాయుడు, పొన్నారావు, కృష్ణవేణి, రాచేటి సుబ్రమణ్యం, గుణాయాదవ్, రాఘవేంద్ర, చంద్రశేఖర్‌నాయుడు, సీతాపతి ఆచారి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి

పుత్తూరు రూరల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 12న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం పుత్తూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ఇన్‌చార్జి సీడీపీవోకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలుచేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, అంగన్‌వాడీ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు విజయకుమారి, మునికుమారి తదితరులు పాల్గొన్నారు.

అభిమాని కుటుంబానికి గుర్తింపు

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : సీఎం నారా చంద్రబాబు నాయుడు అభిమాని కుటుంబానికి మంచి గుర్తింపు లభించింది. దీనిలో భాగంగా ఏపీ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా పెరుమాళ్ మధు బాబును నియమించిన విషయం అందరికీ విధితమే. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకొని సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా కొర్లగుంటకు చెందిన పెరుమాళ్ మధుబాబు ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టిడిపి పార్టీలో ఎప్పటికైనా కష్టపడ్డ వారికి ఫలితం దక్కుతుందన్న నమ్మకం ఉందని మధుబాబు స్పష్టం చేశారు. విజయవాడలో ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మధుబాబును టిడిపి రాష్ట్ర జిల్లా నేతలు, తెలుగు యువత ఘనంగా అభినందిస్తూ మధుబాబు మరెన్నో ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

వడమాలపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త: దివ్యాంగులు భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వడమాలపేట మండల విద్యాశాఖ అధికారి పద్మావతి పేర్కొన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సోమవారం వడమాలపేట భవిత కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల గల పిల్లల యొక్క తల్లిదండ్రులందరూ వీరి మీద జాలితో కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలు ఎదుగుదలకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం వారు అందించే ప్రతి ఒక్క సౌకర్యాలను మినహాయింపులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పిల్లల సమక్షంలో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, పీడీ చంద్రశేఖర్ రాజు, సహిత విద్య ఉపాధ్యాయులు హేమలత, విజయ కుమారి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- సత్యవేడు నియోజక అభివృద్ధికి తుడా తోడ్పాటు
- తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి

నారాయణవనం, పిచ్చాటూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సత్యవేడు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో కలిసి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి సోమవారం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరణియార్ రిజర్వాయర్ దగ్గర నూతనంగా నిర్మిస్తున్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ తుడా పరిధిలోని తొమ్మిది నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేయడనే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్రంను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడానికి సిఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అలాగు తుడా పరిధిలో పలు చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఇందులో భాగంగా మౌళిక సదుపాయాలు, రహదారి నిర్మాణాలు, పార్కుల నిర్మాణం తదితరాలు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పిచ్చాటూరు మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపాలని తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిని కూటమి నాయకులు, కార్యకర్తలు కోరారు. అలాగే పిచ్చాటూరు మండల కేంద్రానికి చేరుకున్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, స్థానిక కూటమి నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, సత్యవేడు నియోజకవర్గ మండలాల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు నెలవారీ చెకప్ తప్పనిసరి

తిరుపతిరూరల్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలు ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని దామినేడు ప్రమరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఉదయశ్రీ సూచించారు. సోమవారం తిరుపతిరూరల్ అవిలాల గ్రామ సచివాలయంలో వైద్య శిభిరం నిర్వహించి, గర్భిణీలకు బి.పి. షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంఫిణి చేసారు. గర్భస్థ శిశువు పెరుగుదల పరీక్ష, హిమోగ్లోబిన్, బరువు పరిశీలనతో పాటు తీసుకోవాలల్సిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అవిలాల గ్రామ సర్పంచ్ చెందిలి వెంకటరమణ, పంచాయతీ కార్యధర్శి రాయుడు, టిడిపి అధ్యక్షుడు సాంబయ్య, బిజెపి అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలలో ప్రత్యేక ప్రతిభావంతుల ప్రతిభ

చంద్రగిరి, డిశంబర్ 8 ప్రభాతవార్త: ప్రత్యేక ప్రతిభావంతుల జిల్లా స్థాయి పోటీలలో లిఖిత్, నందకిషోర్ ప్రతిభావంతమైన ప్రతిభను కనభరిచారని జిల్లా సహిత విద్య సమన్వయకర్త డి.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక భవిత పాఠశాలలో సోమ వారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి షోట్‌పుట్‌లో పి.లిఖిత్ మొదటి స్థానంలో నిలిచాడని అన్నారు. అదేవిధంగా రన్నింగ్ పోటీలలో జి.నందకిషోర్ మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. జిల్లా స్థాయి క్రీడలలో మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్స్ అందుకున్నారని అన్నారు. పిల్లలను అభినందిస్తూ స్వీట్లు పంచిపెట్టారు. భవిత పాఠశాలలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ క్రమంలో పవిత్ర క్యాటరింగ్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు మధ్యాహ్నం రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 భాస్కర్‌బాబు, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం పి.వెంకట రమణారెడ్డి, ఐఈఆర్‌టిలు ఎన్.వెంకట రాజేశ్వరి, ఎస్.శ్యామలాదేవి, ఐఈడిఎస్ఎస్ ఉదయ్‌కుమార్ రెడ్డి, జయలక్ష్మి, పిల్లలు పేరెంట్స్ పాల్గొన్నారు.

హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోవడం తప్పనిసరి : సిఐ

చంద్రగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సిఐ సురేష్‌కుమార్ అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు.. స్థానిక టవర్‌క్లాక్ వద్ద సోమవారం ఆయన ప్రజలకు ప్రజల్లో భద్రతా చైతన్యాన్ని నింపడమే లక్ష్యంగా హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు. గత కొంత కాలంగా పెరిగిపోతున్న ద్విచక్ర వాహన ప్రమాదాలు, కార్ల ప్రమాదాలలో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. హెల్మెట్ ధరించకపోయినా, కారులో సీటు బెల్ట్ ధరించకపోయినా, మద్యం మత్తులో, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినా పోలీసు చర్యలు కఠినంగా వుంటాయని హెచ్చరించారు. నిబంధనలు పాటించండి, పోలీసులకు సహకరించండి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై "ఛాఫ్ కట్టర్"

చంద్రగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పశుసంవర్ధకశాఖ పాడి రైతులకు 50 శాతం సబ్సిడీ ధరపై ఛాఫ్ కట్టర్ (గడ్డి కత్తిరించే యంత్రం) ను అందిస్తున్నట్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కె.వంశీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాఫ్ కట్టర్ అసలు ధర రూ.40,500/-లు కాగా 50 శాతం రూ.20,250/-లకే అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు రైతు సేవా కేంద్రాలలో వెటర్నరీ అసిస్టెంట్‌ను, అదేవిధంగా మీ సమీప పశువైద్యశాలలో సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

దివ్యాంగులను ప్రేమతో ఆధరించండి : ఎంఈఓ

రామచంద్రాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: దివ్యాంగులను ప్రేమతో ఆధరించి అక్కున చేర్చుకోవాలని ఎంఈఓ మార్కొండేయ నాయుడు అన్నారు. సోమవారం మిట్టూరు భవిత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, పింఛన్లు మంజూరు చేయడం, ఉద్యోగాలలో రిజర్వేషన్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 జయవేలు, ఐపిఆర్‌సిలు మనోహర్, రాజేశ్వరీ, ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి : ఎస్ఐ

రామచంద్రాపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: వాహన చోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వుండాలని ఎస్ఐ భక్తవత్సలం అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకపోయినా, హెల్మెట్ ధరించకపోయినా జరిమానాలు భారీగా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ఎదుగుదలకు చేతివృత్తులే ఆర్థిక భరోసా

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) జన్ శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో తుమ్మలగుంట క్లస్టర్ జనార్ధన్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ నందు ఉచిత టైలరింగ్ శిక్షణను రాస్ పొదుపు సంఘాల సంచాలకులు నాగర రాజు ప్రారంభించడం జరిగినది. అనంతరం మాట్లా డుతూ మహిళలు చేతి వృత్తుల్లో శిక్షణ తీసుకుని కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంలా ఉండాలని తెలిపారు. చేతివృత్తులు నేర్చుకుని బ్యాంకు ద్వారా రుణాలను పొంది తద్వారా చిన్న చిన్న యూనిట్లు స్థాపించే స్థాయిలో ఉండాలని తెలిపారు. పొదుపు అప్పులకే పరిమితం కాకుండా పిల్లలను బాగా చదివించి నైతిక విలువలు, సంస్కృతి, సాంప్రదాయాలనుపై అవగాహన కల్పించాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగేశ్వరరావు, మునిరాజా, నీలమ్మ,50 మంది మహిళలు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీల్లో ఎస్వీజెసి విద్యార్థుల ప్రతిభ

తిరుపతి విద్య, డిసెంబర్ 8 ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అన్నమయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన భగవద్గీత-16వ అధ్యాయం, దైవాసుర సంపద్విభాగ యోగం ధారణ పోటీలలో, శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు, డి. నిశాంత్ చక్రవర్తి, జూనియర్ ఎమ్.ఈ సి., మొదటి స్థానం, ఎమ్. జశ్వంత్, సీనియర్ ఎమ్.పి.సి. రెండవ స్థానాన్ని ఇంటర్మీడియట్ కళాశాలల విభాగంలో సాధించి బహుమతులను స్వీకరించిన విద్యార్థులను. కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డా. కె. వెంకట రమణమ్మ, డా. వి. ప్రసన్న లక్ష్మి, కె. యమున పాల్గొన్నారు.

అదుపు తప్పి బోల్తా పడ్డ కారు!

ఏర్పేడు,(శ్రీకాళహస్తిరూరల్) డిసెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి-తిరుపతి జాతీయ రహదారిపై మేర్లపాక దళిత వాడ సమీపంలో ఓ కారు అదుపు తప్పి బోల్తా పడింది.ఈ కారును నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలతో తిరుపతిలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం బోనుపల్లికి చెందిన చిట్టిగుంట సురేష్ డిఆర్‌డిఓ శాఖలోపని చేస్తున్నారు. ఆయన తన స్వగ్రామం నుంచి సోమవారం ఉదయం తిరుపతివైపుకు బయలు దేరారు. కారు వేగంగా నడుస్తుండగా బ్రేక్ కొట్టడంతో కారు పల్టీలు కొట్టింది.దాంతో కారుపై భాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారును నడుపుతున్న సురేష్‌ను బయటకు తీసి తిరుపతికి తరలించారు. వెనుకను వస్తున్న తెలుగుదేశం నాయకుడు చేటి సుబ్రమణ్యం సహచరులు బోల్తా పడిన కారు నుంచి బాధితుని బయటకు తీసి 108కు సమాచారం అందించారు. తీవ్ర గాయాలకు గురైన సురేష్ ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఏర్పేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర మంత్రిని ఘనంగా సత్కరించిన శంకర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : తిరుమల దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి శ్రీపాద్ నాయక్ నీ అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుశంకర్ యాదవ్ కపిల తీర్థం దగ్గర ఉన్న తన ఛాంబర్ వద్దకు విచ్చేసిన కేంద్రమంత్రికి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు. తన చాంబర్‌కు కేంద్రమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. కేంద్రమంత్రికి యాదవులకు సంబంధించిన సమస్యలను తెలియజేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, తిరుపతి టిడిపి అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ, రమేష్ యాదవ్, కిరణ్ యాదవ్, చిట్టి యాదవ్, సోము యాదవ్, హరి, సురేష్ పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలని సీఎంకి వినతి

తిరుపతి విద్య, డిసెంబర్ 8 ప్రభాతవార్త: బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే పెంచాలని అమరావతిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్.నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రోజుకు 150 రూపాయలు, కాస్మోటిక్ చార్జీలు నెలకు 500 రూపాయలుకు పెంచాలన్నారు.

కీచక అధ్యాపకులను డిస్ మిస్ చేయాలి

తిరుపతి విద్య, డిసెంబర్ 8 ప్రభాతవార్త: తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణ్ కుమార్‌ను డిస్ మిస్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టుచేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసాయి.ఈ కార్యకమంలో విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ రాష్ట్ర ఉప్పా అధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి,చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి,వివిధ మండలాల విద్యార్థి విభాగం అధ్యక్షులు గుడ్లూరు రఫీ,వినోద్ కుమార్,యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదలియార్ కార్పొరేషన్ డైరక్టర్ బాధ్యతల స్వీకరణ

పుత్తూరు, డిసెంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరక్టర్‌గా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం విజయ వాడలోని బిసి కార్పొరేషన్ భవన్‌లో డైరక్టర్‌గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, నాయకులు కరుణాకరన్, బాబునాయుడు, ఆనంద్, బి.ఆర్.మురళి, బి.ఎస్.హరి, ధనంజయనాయుడు, జయచంద్రనాయుడు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ధనపాల్‌ను ఘనంగా సత్కరించారు.

రైతులకు ఉచితంగా వేరుశనగ కాయలు

బుచ్చినాయుడు కండ్రిగ, డిసెంబరు 8 ప్రభాతవార్త: విత్తనోత్పత్తి పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన పథకంలో భాగంగా సోమవారం నెలవాయి గ్రామంలో సూళ్లూరుపేట ఫెడ్ పార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు విత్తనపు వేరుశనగ కాయలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌పీవో చైర్మన్ టి.కన్నయ్య నాయుడు, ఫీల్డ్ సూపర్‌వైజర్ టి.గోపికృష్ణ, అకౌంటెంట్ చైతన్య, డైరెక్టర్ మణెమ్మ, సంఘం వినియోగదారుల కన్వీనర్లు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న ఆటో...వృద్ధుడు పరిస్థితి విషమం

కేవీబీ పురం, డిసెంబరు 8 ప్రభాతవార్త: కేవీబీ పురం మండలంలోని బైరాజు కండ్రిగ పిల్ల కాలువ వద్ద

గూడూరు డివిజన్

అంగన్వాడీలు 12న కలెక్టరేట్ల వద్ద ధర్నా

గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఈ నెల 12వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని గూడూరు అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ. ఇంద్రావతి, బి.ఎస్.ప్రభావతి పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మార్చిన సెంటర్లకు పెరిగిన వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. పలు డిమాండ్లపై సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ శిరీషకి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ లీడర్లు ఇ.పెంచలమ్మ, జె.లక్ష్మి, ఎస్.కె.ఆసియా బేగం, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నూరుశాతం ఫలితాలు రావాలి

వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: గురుకులాలో చదువుతున్న ఎస్ఎస్సి, ఇంటర్ నందు విద్యార్థిని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు తీసుకురావాలని డిప్యూటీ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి.వి మల్లేశ్వరరావు గురుకుల ప్రిన్సిపాల్ కిషోర్‌కు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంచి మార్కులు తెచ్చుకుంటే కోరిన చోట పైచదువులకు ప్రభుత్వం చదివిస్తుందని తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల ధర్నా

కోట, డిసెంబర్ 8 ప్రభాత వార్త: కోటలోని సహకార బ్యాంకు వద్ద సోమవారం ఆ బ్యాంకు ఉద్యోగులు, సిబ్బంది ధర్నా చేపట్టారు. ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ జిఓ నంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, సంఘాల షేర్ ధనంపై 6 శాతానికి తగ్గకుండా డివిడెంట్ ఇవ్వాలని, డిఎల్ఎస్ఎఫ్ ద్వారా నిరవధికంగా జీతాలు చెల్లించాలని, సహకార ఉద్యోగులకు గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని, 2019-24 వేతన సవరణ వెంటనే చేపట్టాలని, కెపాసిటీ టు పే నిబంధనలకు సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని కోరారు. ఊనుగుంటపాలెం సిఇఓ శ్రీనివాసులురెడ్డి, తిన్నెలపూడి సిఇఓ శ్రీనివాసులు, సిద్ధవరం సిఇఓ శ్రీనివాసులు, కొత్తపట్నం సిఇఓ గోపీ, బ్రాంచి మేనేజర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల హక్కులను కాలరాస్తున్నారు

వెంకటగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: వీధి వ్యాపారుల హక్కులు మరియు రక్షణ చట్టం అందించే సౌకర్యాలు, బాధ్యతల పై అవగాహన సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. 2014 వీధి వ్యాపారుల హక్కులు మరియు రక్షణ చట్టం ద్వారా అందించే సౌకర్యాలు, బాధ్యతలు, నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వీధి వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం. జనార్ధన్, సిహెచ్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపార సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం.జనార్ధన్, సిహెచ్ శివకుమార్లు పాల్గొన్నారు. ఈ నెల 15వ తిరుపతి బైరాగిపట్టెడ, గంధమనేని శివయ్య కృష్ణా రెడ్డి భవన్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు నరసింహులు ప్రధాన కార్యదర్శి మునీంద్రా, చెంచు కృష్ణా, శంకరయ్య, సుబ్బయ్య, కన్నయ్య, రామయ్య, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైపస్ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

వెంకటగిరి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: స్క్రబ్ టైపస్ వ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. చిగర్ అనే చిన్న పురుగు వల్ల వ్యాధి వ్యాపిస్తుందని చెప్పారు. ఆకస్మాత్తుగా అధిక జ్వరం, తలనొప్పి, శరీరం నొప్పులు వంటివి మార్పులు వస్తాయని చెప్పారు. అకస్మాత్తుగా అధిక జ్వరం తలనొప్పి శరీరం నొప్పులు వంటివి స్క్రబ్ టైర్స్ వ్యాధి సోకినట్లు భావించాలని తెలిపారు. స్క్రబ్ టైపస్ వ్యాధి సోకకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

కొండూరు పాలెంను పంచాయతీ చేయాలి

- సర్పంచి, పట్టపు కాపులు పిజిఆర్ఎస్‌లో విన్నపం

వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పంచాయతీల పునర్విభజనలో భాగంగా కొండూరు పాలెం గ్రామమును పంచాయతీగా చేయాలని దుగ్గరాజ పట్నం గ్రామ సర్పంచి శ్రావణి, పట్టుపు కాపులు కలిసి సోమవారం పిజిఆర్ఎస్‌లో ఎంపీడీవో సాయి ప్రసాద్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పట్టపు కాపులు, సర్పంచ్ శ్రావణి, వైకాపా నాయకుడు మహేంద్ర, ఆవుల రాము, ఎంపీడీవో సాయి ప్రసాద్‌తో మాట్లాడుతూ దుగరాజపట్నం పంచాయతీలోని తొమ్మిది గ్రామాలు ఉన్నాయని, 6 గ్రామాలు పట్టపు కాపురస్తులే జీవిస్తున్నారని తెలిపారు, పంచాయితీ పునర్విభజనలో కార్యక్రమంలో భాగంగా కొండూరు పాలెంను పంచాయతీగా ప్రకటిస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్ని ఎంపీడీవోకి సూచించారు, బంగాళాఖాతం సముద్రం ఆనుకొని ఉన్న గ్రామాలు నుండి కెనాల్ దాటుకొని దుగ్గరాజపట్నం గ్రామానికి వెళ్లాలని, వర్షాలు, తుఫానులు వచ్చిన బస్సు సౌకర్యం లేదన్నారు. ఎంపీడీవో సాయి ప్రసాద్ స్పందించి మాట్లాడుతూ విన్నపం మేరకు ఉన్నతాధికారుల దృష్టికి నివేదికను పంపిస్తానని చెప్పారు.

ఈతకు వెళ్లి వ్యక్తి మృతి!

వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలోని సోమవారం గుంట మడుగులో ఈతకు వెళ్లి వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాలు మేరకు గొల్లపాలెం గ్రామానికి చెందిన ఇన్నమాల ఈశ్వరయ్య (35) తాగిన మత్తులో గొల్లపాలెం గ్రామంలోని ఊరికి ముందు ఉన్న గుంట మడుగులో సరదాగా ఈతకు వెళ్లి మడుగులోనే ఇరికిపోయాడు, చుట్టు పక్కలపొలంలో పనిచేస్తున్న వ్యక్తులు చూడడంతో వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్ బాబుకు, ఫైర్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులకు సమాచారం చేయడంతో ఎస్సై నిఖిల్ బాబు, ఫైర్ సిబ్బంది గుంటమడుగు లోని పడిన వ్యక్తి ఈశ్వర్‌ను గాలించే ప్రయత్నం చేశారు. చాలా సమయం వరకు కనిపించకపోవడంతో గొల్లపాలెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి గజ ఈతగాళ్ళు అయినా మత్స్యకారులను రప్పించి పెద్ద వలలు సహాయంతో ఎట్టకేలకు బాడిని బయటకు తీశారు. అప్పటికే ఈశ్వరయ్య మృతి చెందాడు. ఎస్సై నిఖిల్ బాబు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు పంపించారు. పూర్తి చెందిన ఈశ్వరయ్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

ఆర్చరీ ఛాంపియన్షిప్‌లో సిల్వర్ మెడల్

గూడూరు, డిసెంబర్ 8 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన వెంకట లోకేష్ సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కాలేజీ కరస్పాండెంట్ పంట శ్రీనివాసులురెడ్డి లోకేషన్ సన్మానించి అభినందనలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ పంట శ్రీనివాసులు రెడ్డి వెంకట లోకేష్‌ను, కోచ్ శివశంకర్‌ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా నారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం ప్రయాణికుల ఆందోళన

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఆర్టీసీ బస్టాండులో సోమవారం వాకాడు ఆర్టీసి డిపో తీరుపై ప్రయాణికులు ఆందోళనకు దిగారు. కోట నుంచి ముత్తుకూరుకు బస్సులు సక్రమంగా ఉండటం లేదని ఆరోపించారు. నిర్ణీత సమయమంటూ లేకుండా డిపో అధికారులు ఇష్టారాజ్యంగా బస్సులు నడుపుతూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు నిరసన వ్యక్తం చేశారు. కోట, ముత్తుకూరు మార్గంలో బస్సులు ఎప్పుడో వస్తాయో తెలియక పనులు తరచూ వాయిదా వేసుకోవాల్సి వస్తుందని వాపోయారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకుని వేళకు బస్సులను తిప్పాలని కోరారు.

రోడ్డుపై పడిన చెట్టు...ట్రాఫిక్‌కు అంతరాయం

కోట, డిసెంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని వెంకన్న పాలెం జిడి రోడ్డుపై సోమవారం ఓ చెట్టు పడిపోయింది. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. చెట్టు అక్కడ ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో తెగిపోయాయి. సమాచారం తెలుసుకున్న విద్యుత్‌శాఖ సిబ్బంది లైన్లు మరమ్మతులు చేసి సరఫరా పునరుద్ధరించారు. రోడ్డుపై పడిన చెట్టును సాయంత్రం వరకు అధికారులు తొలగించకపోవడంతో అతికష్టంమీద రాకపోకలు కొనసాగాయి.

దివ్యాంగుల పట్ల చిన్నచూపు తగదు

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పక్కన ఉన్న భవిత దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయుడుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఆదవరం నాగూరు విచ్చేసి మాట్లాడారు. నేటి సమాజంలో పట్టుదల ఉంటే సాధించలేనిదంటూ ఏదీ లేదని, అందుకు దివ్యాంగుల నిదర్శనమని అన్నారు. వారిని చిన్నచూపు చూడకుండా ప్రేమతో ప్రోత్సహించినప్పుడే వారి భవిష్యత్ బంగారు బాట అవుతుందన్నారు. సిరి ఫర్నిచర్స్ అధినేత, రోటరీ క్లబ్ సెక్రటరీ బట్టా సుబ్రహ్మణ్యం, ఎంఇఓ మునిరామయ్య, గోపీకిరణ్, మహేష్, ఉపాధ్యాయురాలు మంజుల, హరిబాబు, రామ్మోహన్ తదితరులు మాట్లాడుతూ దివ్యాంగుల ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రోటరీ క్లబ్ వారు దివ్యాంగులకు బాత్‌రూం వసతులు కల్పించాలని, మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని స్కూల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు, వారి తల్లిదండ్రులకు అమ్మ ఫౌండేషన్ అధినేత కృష్ణవేణి అన్నదానం చేశారు.

హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలి : సీఐ బాబి

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనదారు లందరూ హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని నాయుడుపేట పట్టణ సీఐ బాబి అన్నారు. సోమవారం నాయుడుపేట మండలంలోని మేనకూరు సెజ్ ప్రాంతంలో సుమారు 200 మంది ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలని సూచిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాణరక్షణ పొందడానికి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎస్ఐ ఆదిలక్ష్మి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి బల్లి రమణమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు బల్లి కిరణ్‌కుమార్ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్‌నాథ్ పాల్గొన్నారు. బల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్లు ఆసుపత్రి పరిశుభ్రత కోసం ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది చూపే శ్రద్ధ వల్లే ఆసుపత్రి నిత్యం ప్రజలకు మంచి సేవలు అందిస్తోందన్నారు.

కాలువలో పడి రైతుకూలీ మృతి!

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని వెంగమాంబపురం సమీపంలోని చెరువు కాలువలో ప్రమాదవశాత్తు పడిపోయి ఓ రైతు కూలీ మృతిచెందాడు. మృతుడు వెంగమాంబపురం గ్రామానికి చెందిన మర్రి గురుప్రసాద్‌గా గుర్తించారు. ఇతను కాలువలో పడి మృతిచెందినట్లుగా కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. నాయుడు పేట సీఐ బాబీ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చిన్నారుల ప్రాణాలతో చెలగాటం

- నిర్లక్ష్యంగా ప్రైవేటు స్కూల్ బస్సును నడిపిన డ్రైవర్

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త : పట్టణంలోని ఓ ప్రముఖ విద్యాసంస్థకు చెందిన స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు భయాందోళనకు గురయ్యారు. సోమవారం సాయంత్రం సుమారు 30 మంది విద్యార్థులను ఇళ్లకు చేరవేసేందుకు విద్యాసంస్థ బస్సు బయలుదేరింది. పట్టణంలోని పోలేరమ్మ గుడి దగ్గరకు వచ్చేసరికి గుడి ముందు పూజల కోసం ఉంచిన టేబుల్‌ను ఢీకొంది. ఈ ఘటనతో పెద్ద శబ్దం రావడంతో అక్కడ ఉన్న ప్రజలతో పాటు స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. సమీపంలోనే పోలీసుస్టేషన్ ఉండటంతో పోలీసులు వచ్చి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

కన్నులపండువగా శ్రీ అయ్యప్ప జ్యోతి పూజోత్సవం

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: పట్టణంలో శ్రీ అయ్యప్పస్వామి జ్యోతి పూజోత్సవాన్ని సోమవారం రాత్రి అయ్యప్ప మాల ధరించిన స్వాముల శరణు ఘోషల నడుమ కన్నులపండువగా నిర్వహించారు. ఈ పూజోత్సవానికి నాయుడుపేటతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. అయప్పస్వామి అయ్యప్ప జ్యోతి పూజోత్సవం అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళ వాయిద్యాలు, ప్రత్యేక అలంకరణలు ఆకట్టుకున్నాయి. మహిళా భక్తులు దీపాలు చేతబట్టి గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

ఓజిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఓజిలిలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న సుమారు 20 మంది విద్యార్థులను ఉపాధ్యాయుడు చితకబాదిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విద్యార్థులపై దాడి చేసి గాయపరిచిన ఉపాధ్యాయులు అరుణ్‌కుమార్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. మొదటి నుంచి ఇతని ప్రవర్తన వివాదాస్పదమేనని స్థానికులు విమర్శిస్తున్నారు.

చెరువులో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి!

ఓజిలి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: మండలం రాచపాలెం గ్రామ చెరువులో సుమారు 35-45 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు విఆర్ఓ వెంకటేశ్వర్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని వయస్సు 35 నుంచి 45 సంవత్సరాలు ఉంటుందని, సిమెంటు కలర్ టీషర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్న వ్యక్తి శవాన్ని గుర్తించారు. ఇతను సుమారు నాలుగురోజుల క్రితం మృతిచెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉంది.

నో హెల్మెట్.. నో పెట్రోల్

- ఈ నెల 15 తర్వాత కఠినంగా అమలు- సీఐ మురళీకృష్ణ వెల్లడి

సూళ్లూరుపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, తడ పరిధిలోని పెట్రోల్ బంకుల్లో నో హెల్మెట్, నో పెట్రోల్ అనే నినాదంతో నిబంధనలను కఠినతరంగా డిసెంబర్ 15వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు సిఐ మురళీకృష్ణ వెల్లడించారు. రోడ్లు ప్రమాదాలను నివారించే ప్రక్రియలో భాగంగా హెల్మెట్ ఉంటేనే టూ వీలర్స్‌కు పెట్రోల్ పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పెట్రోల్ బంకుల మేనేజర్లకు సూచించారు. అలాగే ఈ విషయమై ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. అపాచీ సెజ్, శ్రీసిటీ, గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాల, ఇతర విద్యా సంస్థల్లో ఈ విషయమై అవగాహన కల్పిస్తామని, ఇందుకు ప్రజలతో పాటు పెట్రోల్ బంకుల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

తడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమ అభివృద్ధిపైనే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. రైతులకు రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు, అన్నదాత సుఖీభవ, విత్తనాలు ఎరువులు పంపిణీ భూసార పరీక్షలు పంటకు మద్దతు ధర రైతులకు అందిస్తున్నామని అదేవిధంగా వ్యవసాయ మార్కెటింగ్ అభివృద్ధికి సహకరిస్తామని తెలియజేశారు. సోమవారం వ్యవసాయ కమిటీ మొదటి సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి వ్యవసాయ మార్కెటింగ్ ఆవరణంలో మొక్కలు నాటారు వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ ఆకుతోట రమేష్ మాట్లాడుతూ మార్కెటింగ్ యాడ్ అభివృద్ధికి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యము కొనుగోలు ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ ఓడూరు రవీందర్ రెడ్డి, పళని, సెల్వం, కూటమి నేతలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జడ్పీ హైస్కూలులో హిందీ ప్రతిభ

కేవీబీపురం, డిసెంబరు 8 ప్రభాతవార్త: మండలంలోని ఆరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల కోసం హిందీ ప్రతిభ అన్వేషణ పరీక్షను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షల్లో సుమారు 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ భాష ప్రతిభను ప్రదర్శించారు. కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోనటి సురేష్ ఆధ్వర్యంలో కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా ప్రతిభ పరీక్షలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ప్రతి తరగతిలోపాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు శ్రీహరిరెడ్డి, శంకర్, లీలావతి, సమన్వయంతో సహకారం అందించారు.

జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా కైలాసం యాదవ్

విజయపురం, డిసెంబరు 8 ప్రభాతవార్త: విజయపురం మండలం కోసలనగరం గ్రామానికి చెందిన కైలాసం యాదవ్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన చిలకం ఈశ్వర ప్రసాద్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, జనరల్ సెక్రటరీ అట్లూరి శ్రీనివాసులు, నా శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. నన్ను నమ్మి పార్టీ పెద్దలు కల్పించిన పదవికి అన్ని విధాలా న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కాణిపాకం ఆలయానికి 12 లక్షలు విరాళం

కాణిపాకం, డిసెంబర్ 8 ప్రభాతవార్త: శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పథకాలకు ముగ్గురు భక్తులు వేర్వేరుగా 12 లక్షలు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు హైదరాబాద్‌కు చెందిన సిద్దారెడ్డి ఉమాదేవి, సిదార్థ, నివేదిత వారి కుటుంబసభ్యులు నిత్యాన్నదాన పథకానికి ఐదు లక్షల రూపాయలు, శ్రీసిద్ధి వినాయక గోసంర క్షణ ట్రస్ట్‌కు మరో ఐదు లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే రాజమండ్రికి చెందిన నంబూరి గోపాలకృష్ణ వారి కుటుంబసభ్యులు గోంసరక్షణ ట్రస్ట్‌కు లక్ష రూపాయలను డీడీ రూపంలో ఆలయానికి విరాళంగా అందజేశారు. అలాగే చిత్తూరుకు చెందిన ఇంద్రాణి, బాలసుబ్రమణ్యం దంపతులు నిత్యాన్నదాన పథకానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. విరాళ మొత్తాలను దాతలు కుటుంబ సభ్యులతో కలసి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబులకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కాశీవిశ్వేశ్వరస్వామి సేవలో ఆర్.కె.రోజా

పుత్తూరు (నగరి), డిసెంబరు 8 ప్రభాతవార్త : నగరి రూరల్ మండల పరిధిలోని బుగ్గ గ్రామంలో వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయంలో పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆమె సోదరుడు రామ్‌ప్రసాద్‌రెడ్డి సోమ వారం భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు, అలంకార సేవలు, దీపారాధనలు నిర్వహించారు. కాశీ విశ్వేశ్వరస్వామి భక్తుల కష్టాలు తొలగించి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం రోజా ఆలయ ఆవరణలో వున్న ఉసిరి చెట్టు, జమ్మి చెట్లకు దీపారాధన చేసి ఆలయ పూజారుల ఆశీర్వచనాన్ని అందుకున్నారు. ఆలయం ఎదుట సుమారు 300 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతర కొసం ఊరంతా విద్యుత్ దీపాలు

-ఎంఎల్ఏ చొరవతో ముస్తాబులు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరకు శ్రీకాళహస్తి ముస్తాబవుతోంది. అలంకారాల్లో పోటీపడి జాతర ఏర్పాట్లను చేపట్టార్డు సోమవారం జాతర నిర్వహణకు సంబంధించి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆలయాధికారి డి.బాపిరెడ్డితో చర్చించారు. స్థానిక సంబరాలు కాబట్టి నాలుగుమాడా వీధుల్లో విద్యుత్ దీపాల వెలుగులు నింపాలని ఆదేశించారు. ఊరంతా విద్యుత్ దీపాల వెలుగులు నింపారు. ఆనవాయితీ మేరకు జాతర సందర్భంగా నేడు ఏడుగంగమ్మలకు సారె బహుకరించనున్నారు.

ఏడుగంగమ్మలు ఎక్కడెక్కడ?

ఏడుగంగమ్మల జాతరకు దేవస్థానంనిర్వహిస్తోంది. ఈజాతరకు సందించి ధూర్జటి కూడా రచనలు చేసినట్లు సమాచారం. పార్వతీదేవి తండ్రి అడవిరాజు నిర్వహించే యాగానికి భర్త మాటలు వినకుండా వెళ్లి భంగపడినట్లు పేర్కొన్నారు. ఆభాదను భరించలేక హోమంలో దూకటం కాలని శరీరాన్ని పరమేశ్వరుడు భుజాన వేసుకుని వెళ్తుండగా ఏడుచోట్ల కాలిన శరీరభాగాలు పడడంతో ఏడు రూపాలు ఏర్పడ్డాయని చెబుతారు. గాలిగోపురం, తేరువీధి, పెండ్లిమండపం, బేరివారి మండపం, జయరామ రావువీధి, కొత్తపేట, గాంధీవీధిల్లో గంగమ్మలను ఏర్పాటుచేస్తారు.